క్లుప్తంగా

అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి భూమిపూజ



కేటీదొడ్డి: మండలంలోని పాతపాలెంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు శనివారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచు సూర్యప్రకాష్ కొబ్బరికాయ కొట్టి పూజ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచు క్రిష్ణయ్య, మాజీ ఎంపీటీసీ కృష్ణ, నాయకులు వెంకన్‌గౌడు, ఆంజనేయులు, వెంకటప్ప, రాములు, బాబు, రంగస్వామి పాల్గొన్నారు.

వేంకటేశ్వర ఆలయానికి బంగారం వితరణ



కేటీదొడ్డి: మండలంలోని వెంకటాపురం గ్రామంలో కొండపై వెలసిన శ్రీపాగుంట లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి గద్వాలకు చెందిన రంగస్వామిగౌడు దంపతులు అర తులం బంగారం అమ్మవారి బంగారం కిరీటం కోసం శనివారం ఆలయ సిబ్బందికి అందజేశారు. అనంతరం వారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి శేషవస్త్రాలతో వారిని సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ పెద్దలు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలి



మల్దకల్: ఆశా కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారి సంఘం సభ్యులు సరస్వతి, కాంతమ్మ, సుజాతలు తెలిపారు. శనివారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు శంకరమ్మ, పద్మమ్మ, నర్సమ్మ, కేశమ్మ పాల్గొన్నారు.
మానవపాడు: మండల కేంద్రంలోని ఆశా కార్యకర్తల సమ్మె కొనసాగుంతోంది. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సమ్మె నిర్వహించారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పల్లెల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



ఎర్రవల్లిచౌరస్తా: పల్లెల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ స్నేహ అన్నారు. శనివారం ఎర్రవల్లి మండలంలోని సాసనూలులో నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం కోసం ఎంపీపీ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. నిరుపేద కుటుంబాల కోసం కేసీఆర్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. కార్యక్రమంలో పీఆర్ఏఈ పాండు రంగారావు, కార్యదర్శి కౌసల్య, నాయకులు శ్రీధర్‌రెడ్డి, మల్లన్న, వీరన్న, బాబురెడ్డి, రామయ్య ఉన్నారు.

కారు డ్రైవర్‌పై కేసు నమోదు

ఉండవెల్లి: మండలంలోని అలంపూర్ చౌరస్తాలోని దూమ్ డాబా ఎదురుగా సెప్టెంబర్ 30న కారు బోల్తా పడింది. దీంతో కారు డ్రైవర్‌పై శనివారం కేసు నమోదైంది. ఎస్ఐ బాల్‌రాజు వివరాల ప్రకారం.. కర్నూల్ నుంచి రహ్మతునిసా గత నెల 29న బిడ్డను, మనవడిని హైదరాబాద్‌లోని ఏయిర్‌పోర్టులో వదిలేసి 30న కర్నూల్‌కు తిరిగి వస్తున్నాడు. ఈ క్రమంలో అలంపూర్ చౌరస్తాలోని జాతీయ రహదారిపై అతివేగంగా వెళ్తున్న కారు బోల్తా పడింది. దీంతో రహ్మతునిసాకు గాయాలు కావడంతో చికిత్స తీసుకున్నాడు. శనివారం కారు డ్రైవర్ నవాజుద్దీన్‌పై ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వివాహిత అదృశ్యం..
గద్వాల క్రైం: వివాహిత అదృశ్యం అయిన ఘటన గద్వాల మండలం చోటు చేసుకుంది. రూరల్ ఎస్ఐ ఆనంద్ వివరాల ప్రకారం.. వివాహిత (35) శుక్రవారం ఉదయం ఇంటి నుంచి పని నిమిత్తం బయటకు వెళ్లింది. సాయంత్రం వరకు ఆమె ఇంటికి రాకపోవడంతో శనివారం ఉదయం కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పారిశుద్ధ్యంపై చిత్తశుద్ధి ఏది?

- గ్రామాల్లో రోడ్లపై మురుగు
- ఇళ్ల చుట్టూ వానన..
- పట్టించుకోని అధికారులు



మానవపాడు అస్తవ్యవస్తంగా ఉన్న మురుగు కాలువ

మానవపాడు: గ్రామాలను శుభ్రంగా తీర్చిదిద్దేందుకు ఇటీవల పల్లెప్రగతి పనులు చేపట్టినా, క్షేత్రస్థాయిలో ఎక్కడి సమస్యలు అక్కడే పేరుకుపోయాయి. గ్రామ పంచాయతీల్లో ప్రధాన రహదారులకు సైడ్ డ్రెయినేజీలు లేకపోవడంతో మురుగు నీరంతా రోడ్లపై పారుతోంది. దీని వల్ల తీవ్ర దుర్గంధం వెదజల్లుతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. చిన్నపాటి జల్లులు కురిసినా మురుగు, వర్షపు నీరంతా రోడ్లపైకి వస్తోంది. దీంతో రాకపోకలకు, బాటసారులు, వాహనదారులకు ఇబ్బందులేర్పడుతున్నాయి. మండలంలో 16 గ్రామ పంచాయతీలు ఉండగా, చాలా గ్రామాల్లో డ్రెయినేజీలు లేవు.

నిలిచిన నీటితో దోమలు వృద్ధి..
పంచాయతీల్లో డ్రెయినేజీలు సరిగా లేకపోవడంతో కాలనీల్లో మురుగునీరు ఇళ్ల ఆవరణలోకి వచ్చి చేరుతోంది. నిలిచిన నీటిలో దోమలు వృద్ధిచెంది పలువురు రోగాల బారిన పడుతున్నారు.

రోడ్లకు ఇరువైపుల డ్రెయినేజీలు కరువు..
మండల వ్యాప్తంగా ప్రధాన రహదారుల గుండా రోడ్లకు ఇరువైపులా సైడ్ డ్రెయినేజీలు నిర్మించ లేదు.

డ్రెయినేజీలు నిర్మించండి..



మురుగు కాలువలు, ప్రధాన రోడ్లలో మురుగు వాసనలతో ఇబ్బందులు పడుతున్నాం. ప్రజాప్రతినిధులకు, అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు. మా ఇంటిముందు నిత్యం మురుగునీటితో ఇబ్బందులు పడుతున్నాం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.
– బీమవరం నాగరాజు, చెన్నిపాడు

నిధులు మంజూరు చేయాలి..



పంచాయతీ పరిధిలోని ప్రధాన రోడ్లకు ఇరువైపులా సైడ్ డ్రెయినేజీల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలి. ఏటా వర్షాకాలంలో బస్టాండ్ ప్రాంతం, ప్రధాన రోడ్లు చిన్నపాటి చినుకులకే ఇబ్బందులు తప్పడం లేదు.
– రమేష్, మానవపాడు

పనులు పూర్తి చేస్తాం..
మండలంలోని గ్రామాల్లో సైడ్ డ్రెయినేజీలు లేక రోడ్లపై మురుగు నీరు పారుతోంది. వీధుల్లో ఎక్కడైతే డ్రెయినేజీ కావాలో నివేదికలు తయారు చేసి వాటి నిర్మాణం చేపడతాం.
– రమణరావు, ఎంపీడీఓ, మానవపాడు

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి



కమ్యూనిటీ హాల్ పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల: నియోజకవర్గం అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. 21వ వార్డులోని శ్రీనివాస కాలనీలో రూ.15 లక్షలతో చేపట్టే ఆరెకటిక కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శనివారం ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. అనంతరం 23వ వార్డులోని శివాలయం అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహించారు. జిల్లా కేంద్రంతో పాటు ప్రతి గ్రామంలో ప్రగతి పరుగులు పెట్టడంతో పాటు పథకాల అమల్లో అగ్రగామిగా నిలుపామని, రానున్న రోజుల్లో గద్వాలను అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమాలలో మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, వైస్ చైర్మన్ బాబర్, వార్డు కౌన్సిలర్లు నాగిరెడ్డి, అనిత, అరేకటిక సంఘం జిల్లా అధ్యక్షుడు అభిలాష్‌నాగరాజు పాల్గొన్నారు.

బీటీరోడ్డు నిర్మాణానికి భూమి పూజ..
ధరూరు: మండల కేంద్రం నుంచి గట్టు మీదుగా బల్గెర వరకు వెళ్లే బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, మండల జెడ్పీటీసీ పద్మావెంకటేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, సర్పంచు పద్మమ్మ, ఎంపీటీసీ దౌలన్న పాల్గొన్నారు.

మండల కేంద్రంలో ఒక్క మార్కు తక్కువ వచ్చి పోలీస్ ఉద్యోగం రాలేదని మనస్తాపంతో మృతిచెందిన దేవార్జున్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు.

పేదలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగకరం
గద్వాల రూరల్: పేద ప్రజలకు మెరుగైన వైద్యం కోసం సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే అన్నారు. క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ నిధి ఎల్ఓసీలను అందజేశారు.

పోషకాహారంతోనే ఆరోగ్యం

మల్దకల్: గర్భిణీలు పోషకాహారం తీసుకోవడం ద్వారానే ఆరోగ్యంగా ఉంటారని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నాగరాణి అంగన్‌వాడీ టీచర్లకు సూచించారు. శనివారం మండలంలోని అమరవాయి అంగన్‌వాడీ కేంద్రాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ, బాలింతలకు అందజేస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాలు, గుడ్లు, ఆకు కూరలు ఎక్కువగా తీసుకోవడంతో పాటు ప్రభుత్వ ఆస్పత్రిలోనే ప్రసవాలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు తిమ్మమ్మ, యశోదమ్మ, పద్మమ్మ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



అయిజ: గుండెపోటుతో మృతి చెందిన బాధిత కుటుంబానికి శనివారం గ్రామంలోని యువకులు రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఎక్లాస్‌పురంలో నివాసముంటున్న రైతు రాఘవేంద్రగౌడ్(39) శుక్రవారం రాత్రి భోజనం చేసి ఇంట్లో నిద్రిస్తుండగా గుండెపోటు రావడంతో మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న గ్రామంలోని యువకులు రూ.10 వేల నగదును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

కళ్లకు గంతలతో నిరసన



గద్వాల అర్బన్: తమ సమస్యలను పరిష్కరించాలని జిల్లా స్థాయిలో ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు జిల్లా కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణంలో చేపట్టిన సమ్మె 9వ రోజుకు చేరింది. ఈ మేరకు శనివారం కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పంచాయతీ ఆపరేటర్లు, ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, పేస్కేల్ అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో డీపీఎం రమేష్ బాబు, జిల్లా అధ్యక్షుడు భార్గవ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు నాగరాజు, జనరల్ సెక్రటరీ రాకేష్ రెడ్డి, కోశాధికారి జగదీష్, ఆయా మండల ఆపరేటర్లు ఉన్నారు.

విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలి



జల్లాపురం పాఠశాలలో పరీక్షలను పరిశీలిస్తున్న డీఈఓ సిరాజుద్దీన్

మానవపాడు: విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని డీఈఓ సిరాజుద్దీన్ తెలిపారు. శనివారం మండలంలోని జల్లాపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. పాఠశాలలో ఉపాధ్యాయులు నిర్వహించిన పరీక్షలను పరిశీలించారు. విద్యార్థులు రాబోయే పదో తరగతిలో 100 శాతం ఫలితాలు సాధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విషువర్ధన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓటు భవిష్యత్‌కు భరోసా



మాట్లాడుతున్న నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గొంగళ్ల రంజిత్ కుమార్

అయిజ: ఓటు మన భవిషవ్యత్‌కు భరోసా అని, దాన్ని అమ్ముకొని ప్రజలు అబాసుపాలు కావొద్దని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గొగ్గళ్ల రంజిత్‌కుమార్ అన్నారు. నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నియోజకవర్గ సమన్వయకర్త క్రాంతిదళ్ నాగేష్‌యాదవ్ అధ్యక్షతన శనివారం ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో 'యువత ఓటు చైతన్య సదస్సు' నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడారు. ఓటు అనే ఆయుధాన్ని సక్రమంగా వాడి చిత్తశుద్ధి గల నాయకత్వాన్ని ఎన్నుకునే దిశగా యువత, విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని కోరారు. కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి కన్వీనర్ బుచ్చిబాబు, అలంపూర్ నియోజకవర్గం సమన్వయ కర్తలు క్రాంతిదళ్ నాగేష్, గొనింటి వీరేష్, జిల్లా కార్యదర్శులు లవన్న, రంగస్వామి, కిషోర్, రవి పాల్గొన్నారు.

ప్రతి మహిళకు బతుకమ్మ చీర



ర్యాలంపాడులో బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి

ధరూరు: సీఎం కేసీఆర్ దసరా కానుకగా ప్రతి మహిళకు బతుకమ్మ చీరను అందిస్తున్నారని మండల వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, బూరెడ్డిపల్లి సర్పంచ్ బండ్ల జ్యోతి అన్నారు. శనివారం మండలంలోని ర్యాలంపాడు, ఓబులోనిపల్లి గ్రామాల్లో బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచులు కర్రెమ్మ, పరశురామ్, ఉప సర్పంచు వెంకట్రామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి వసంత, మండల యూత్ అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

గట్టు: మండలంలోని మాచర్లలో బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఎంపీటీసీ షమీమ్ బేగ, ఉప సర్పంచు ఉరుకుందు, కార్యదర్శి ప్రదీప్‌లు మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు.



మాచర్లలో బతకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న ఎంపీటీసీ షమీమ్‌బేగం

కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మహిబూబ్, ఉస్సేన్, వెంకటేష్, వడ్ల నర్సింహులు, గుడిసె నర్సింహులు, శేషన్న, చంద్రయ్య రాజు, బుజ్జి, శివరాజు పాల్గొన్నారు.

పాదయాత్రకు బయలుదేరిన నాయకులు

ధరూరు: అలంపూర్‌లో చేపట్టిన మాదిగల విశ్వరూప పాదయాత్ర ప్రారంభానికి మండలంలోని మార్లబీడు నుంచి ఎమ్మార్పీఎస్ నాయకులు తరలి వెళ్లారు. అలంపూర్ నుంచి హైదరాబాద్‌కు చేపట్టిన విశ్వరూప పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో దేవదాసు, సుందర్‌రాజ్, కృష్ణ, ఏసన్న, ఆనంద్ పాల్గొన్నారు.

రైతు భరోసా సభను విజయవంతం చేయాలి

ఎర్రవల్లిచౌరస్తా: రైతుల సమస్యల పరిష్కారం కోసం బీఎస్పీ ఆధ్వర్యంలో ఈ నెల 18న మానవపాడు మండల కేంద్రంలో నిర్వహించే రైతు భరోసా సభను విజయవంతం చేయాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కేశవరావు అన్నారు. శనివారం ఇటిక్యాల మండల కేంద్రంలో బీఎస్పీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు భరోసా సభ వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల హోంమంత్రి మహ్మద్‌అలీ గన్‌మెన్ చెంపపై కొట్టడం దుర్మార్గమైన చర్య అన్నారు. తక్షణమే హోంమంత్రి క్షమాపణ చెప్పాలన్నారు. కార్యక్రమంలో నాయకు లు తిరుపాల్, యువరాజ్ ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలు సుభిక్షం



కాంగ్రెస్ పార్టీ కరపత్రాలను అందజేస్తున్న కాంగ్రెస్‌నాయకులు

అయిజ: బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనతో ప్రజలు విసిగిపోయారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలు సుభిక్షంగా ఉంటారని ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మద్దిలేటి అన్నా రు. శనివారం పట్టణంలోని వివిధ కాలనీల్లో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన తిరుగబడుదాం, తరిమికొడుదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో హనుమన్న, సులోచనమ్మ, దేవేంద్ర, మల్లికార్జున్, సూర్యచంద్ర పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోంది..
ఎర్రవల్లిచౌరస్తా: కేసీఆర్ ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తోందని జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ శంకర్‌రెడ్డి అన్నారు. శనివారం ఎర్రవల్లి మండలం తిమ్మాపురంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో తిరగబడుతాం-తరిమికొడదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో నిరుద్యోగులను, పేద ప్రజలను హామీల పేరుతో మోసం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు వచ్చే ఎన్నికల్లో తగినబుద్ధి చెప్పాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, ఆంజనేయులు, ఉమాపతి నాయుడు, కరీం, నల్లన్న, సుందర్, ఉస్సేన్ ఉన్నారు.

ఎమ్మెల్యే తీరు అభ్యంతరకరం



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర నాయకులు పుట్ట ఆంజనేయులు

గద్వాల అర్బన్: 'మీకు రోడ్లపై తిరగటం అలవాటైపోయింది.. కమ్యూనిస్టుల మాట విని చెడిపోతున్నారు.. మీకు న్యాయం జరగదు.. మీ నాయకులు రోడ్డుపై కూసుంటేనే పేరొస్తది' అని గద్వాల ఎమ్మెల్యే ఆశా వర్కర్లతో మాట్లాడడం దుర్మార్గమని, వారిని బెదిరించే ధోరణిలో మాట్లాడడం సరికాదని సీఐటీయూ రాష్ట్ర నాయకులు పుట్ట ఆంజనేయులు మండిపడ్డారు. శనివారం జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీవో భవనంలో నిర్వహించిన సీఐటీయూ జిల్లా స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. సమ్మెలో భాగంగా ధరూరులో ఆశా వర్కర్లు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం ఇచ్చే సందర్భంలో ఎమ్మెల్యే మాట్లాడిన తీరు అభ్యంతరకరంగా ఉందన్నారు. సీఎం కేసీఆర్, కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు పోరాటం చేయకుండానే తెలంగాణ రాష్ట్రం వచ్చిందా? అని నిలదీశారు. కమ్యూనిస్టు పార్టీలు కార్మిక సంఘాల వెంట ఉండి అనేక పోరాటాలు చేసి సమస్యలు పరిష్కరించిన చరిత్ర ఉందన్నారు. కమ్యూనిస్టుల చరిత్రను ఎమ్మెల్యే తెలుసుకోవాలని హితవు పలికారు. పోరాటాలను అపహాస్యం చేసే పద్ధతుల్లో మాట్లాడం మానుకోవాలన్నారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి, కార్యదర్శి వీవీ నర్సింహ, వెంకటేశ్వర్లు, నర్సింహులు, మాలిక్ బాషా, బుచ్చన్న, సుజాత, రాధమ్మ, నాగ ప్రమీల ఉన్నారు.

రవాణా వ్యవస్థకు ప్రభుత్వం పెద్దపీట



బ్రిడ్జి నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే అబ్రహం

అయిజ: గ్రామాలు అభివృద్ధి చెందాలంటే రవాణా సౌకర్యం బాగుండాలని, రోడ్లు, వంతెన నిర్మాణాలకు రాష్ట్రం ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. శనివారం మండలంలోని మేడికొండకు వెళ్లే మార్గంలో ఉన్న పోలోని వాగుపై రూ.2.79 కోట్లతో బ్రిడ్జి నిర్మించేందుకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బ్రిడ్జి నిర్మాణం నిర్ణీత కాలంలో పూర్తిచేయాలని, నిబంధనలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యర్తలు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలు ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే
అలంపూర్: ఎన్నో ఏళ్లుగా నివాసముంటున్న నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. అలంపూర్ చౌరస్తాలో ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం జరిగిన ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై పట్టాలు పంపిణీ చేశారు. తెలంగాణ ప్రభుత్వం నిరుపేదలకు పంచుతున్న ఇళ్ల స్థలాలు లక్షల విలువ చేస్తాయన్నారు. తెలంగాణలో ప్రతి ఇంటికీ ఏదో ఒక ప్రభుత్వ పథకాన్ని అందించామన్నారు. మిగిలిన వారికి కూడా పట్టాలు వచ్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రెవెన్యూ అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం..
పేదల అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. అలంపూర్ చౌరస్తాలో వాల్మీకి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 10 సెంట్ల స్థలం, నిర్మాణానికి రూ.25 లక్షలు కేటాయించి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వాల్మీకి సంఘం నాయకులు పాల్గొన్నారు.

పేదలకు అవకాశం కల్పించండి



ఎంపీడీఓకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

అయిజ: గృహలక్ష్మి, బీసీబంధు పథకాల అమలులో పేదలకు అవకాశం కల్పించాలని బీజేపీ నాయకులు కోరారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సాయిప్రకాష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు శేఖర్ మాట్లాడారు. బీసీ బంధు, గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ నాయకుల జోక్యం ఎక్కువగా ఉందని, ప్రజాప్రతినిధులు సూచించిన వారి పేర్లను మాత్రమే అధికారులు అర్హుల జాబితాలో చేర్చుతున్నారని ఆరోపించారు. నిజమైన అర్హులకు న్యాయం జరుగకుంటే బీజేపీ తరుపున పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాష్ట్ర ఎస్సీ మోర్చ కార్యవర్గ సభ్యుడు మాదన్న, జిల్లా కిసాన్ మోర్చ ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, తిరుమలేష్, శశిధర్, భీమ్‌రెడ్డి, కృష్ణ, వీరేష్, వెంకటేష్ పాల్గొన్నారు

దోమలు ప్రబలకుండా చర్యలు చేపట్టండి



మున్సిపల్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కలీముల్లా

శాంతినగర్: వడ్డేపల్లి మున్సిపాలిటీలో దోమలు ప్రబలకుండా వెంటనే చర్యలు చేపట్టాలని ఎంఐఎం పార్టీ అలంపూర్ తాలూకా అధ్యక్షుడు కలీముల్లా మున్సిపల్ అధికారులను కోరారు. వడ్డేపల్లి మున్సిపాలిటీలోని పది వార్డుల్లో మురుగు కాల్వలు శుభ్రం చేయించాలని, దోమలు ప్రబలకుండా ఫాగింగ్ చేయించాలని, చెత్తా చెదారం ఎప్పటికప్పుడు శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని మేనేజర్‌కు శనివారం ఆయన వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట జ్వరాల బాధితులు ఉన్నారు.

విద్యలో ముందుకు సాగుదాం



విద్యార్థిని సన్మానిస్తున్న అధికారులు

గట్టు: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగు పరచడం ద్వారా విద్యారంగాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు అందరు సహకరించాలని ఎంఈఓ కొండారెడ్డి కోరారు. శనివారం ఆస్పిరేషన్ బ్లాక్‌లో భాగంగా శిక్షా ఏక్ సంకల్ప్ కార్యక్రమాన్ని చేపట్టారు. మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను, ఉపాధ్యాయులను ఎంఈఓ కొండారెడ్డి, మల్దకల్ ప్రాజెక్టు సీడీపీఓ కమలాదేవిలు సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో బ్లాక్ లెవల్ అధికారులు కమలాదేవి, కొండారెడ్డి, ప్రసా ద్ ఉన్నారు.